ప్రజాశక్తి
సోమవారం 19 మే, 2025
5
శ్రీకాకుళం



నేడు ప్రజా ఫిర్యాదుల నమోదు
కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం

జిల్లా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక నిర్వహిస్తున్నామని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో వారి ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. నమోదైన వినతుల పరిష్కారం వివరాల కోసం 1100 నంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని సూచించారు. ప్రజా ఫిర్యాదుల నమోదు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సైనికులకు మద్దతుగా ర్యాలీ

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం పట్టణంలో ఆదివారం ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ ఆధ్వర్యాన చేపట్టిన తీరంగ యాత్రలో దేశభక్తి చాటింది. భారత్ సైనికులు ధైర్యసాహసాలు కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉగ్రదాడులతో భారత్‌ను బయపెట్టలకున్న పాకిస్తాన్‌కి మన దేశం ధీటుగా సమాధానం చెప్పిందన్నారు. ఆపరేషన్ సిందూరతో భారత్ పరాక్రమం ఒక్కసారిగా ప్రపంచానికి చాటి చెప్పిందన్నారు. సైనికులు ఆత్మస్థైర్యాన్ని, ధైర్యసాహ సాలకు అందరం అండగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా ఆర్‌టిసి బస్టాండ్ కూడలి నుంచి 110 మీటర్ల మువ్వన్నెల జెండా చేతబట్టి నినాదాలతో భారీ ర్యాలీ సాగింది. కార్యక్రమంలో కూటమి నేతలు దాసరి రాజు, నిర్మలారెడ్డి, కాళ్ల ధర్మారావు, నందిక జాని, మణి చంద్రప్రకాశ్, సంతోష్‌పట్నాయక్, లీలారాణి తదితరులు పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం : ఆకట్టుకున్న మువ్వన్నెల జెండా

ఆమదాలవలస : పహల్గామ్ దాడికి ప్రతిదాడిగా భారతదేశం చేపట్టిన సిందూరు ఆపరేషన్‌తో ఉగ్రవాద సంస్థలు హడలెత్తిపోయాయని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. పట్టణంలో ఎమ్మెల్యే భారత సైన్యానికి మేము సైతం అంటూ నిర్వహించిన తిరంగా యాత్ర జనసంద్రంగా మారింది. పట్టణంలోని వన్ వే జంక్షన్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం నుంచి కృష్ణాపురం కూడలి వరకు, తిరిగి అక్కడ నుంచి మహాత్మా గాంధీ విగ్రహం వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం రైల్వే స్టేషన్ కూడలి వద్ద మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ నాయుడు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షులు తమ్మినేని సుజాత, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రణస్థలం రూరల్: ఆపరేషన్ సిందూరు విజయవంతమైన సందర్భంగా మండల కేంద్రంలో విజయవంతంగా తిరంగా ర్యాలీని కూటమి నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, గొర్లె లక్ష్మణరావు, పిషిని జగన్నాథం నాయుడు, లంకశ్యాం, పిన్నింటి భానోజీనాయుడు, ముప్పిడి సురేష్ పాల్గొన్నారు.

పలాస : ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి కాశీబుగ్గ మూడు రోడ్ల కూడలి వరకు కూటమి నాయకులు, మాజీ సైనికులు జాతీయ పతాకాలను ఎగురవేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దుర్గారావు, అట్టాడ వాసు, అంబటి కృష్ణమూర్తి, కుమార్ నాయక్, పాలవలస వైకుంఠరావు, తమ్మినేని మాధవరావు పాల్గొన్నారు.

నరసన్నపేట : భారత బలగాలు తిరుగులేని ధైర్య సాహసాలు ప్రదర్శించాయని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. నరసన్నపేట ప్రభుత్వ కళాశాల మైదానం నుంచి తిరంగా ర్యాలీని ప్రారంభించారు. అక్కడి నుంచి పల్లిపేట రోడ్డు కూడలి, లక్ష్మి టాకీస్ వరకు ర్యాలీ చేపట్టి అనంతరం మానహారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ భారత్ దీటైన సమాధానం ఇవ్వగలదన్న సందేశాన్ని ప్రపంచానికి తెలిజేశామన్నారు. కార్యక్రమలో కూటమి నాయకులు, కార్యకర్తలు మాజీ సైనికులు, వ్యాపారస్తులు, కర్షకులు, కార్మికులు పాల్గొన్నారు.

టెక్కలి: ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం ర్యాలీ స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద ప్రారంభమైంది. ఈ ర్యాలీ ఇందిరాగాంధీ కూడలి వరకు సాగింది. కార్యక్రమంలో ప్రజా చైతన్య కళా సమితి కార్యదర్శి చిలుకు కృష్ణారావు, సైనికుల ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు అట్టాడ రవిబాబ్జీ, నరేంద్ర చక్రవర్తి, సాయికృష్ణ, యోగా కేంద్ర నిర్వాహకులు శేఖర్, ఉదయ్‌కుమార్, తమ్మినేని ఆనందరావు, చంద్రశేఖర్ పట్నాయక్, ఉత్తరకవాటం గణపతిరావు, ఆనిశెట్టి చిట్టెన్న, కుప్పిలి నగేష్ ఆపల్గొన్నారు.

శ్రీకాకుళం: భారత్- పాక్ యుద్ధం నేపథ్యంలో బాగంగా భారత సైనికుల విరోచిత పోరాటానికి దళిత సంఘాల జెఎసి నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ నేపథ్యంలో ఆదివారం నగరంలోని ఎన్‌జిఒ హోమ్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు సైన్యానికి మద్దతు తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌సి కార్పొరేషన్ డైరెక్టర్ బోనెల అప్పారావు, ఎస్‌సి, ఎస్‌టి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దండాసి రాంబాబు(జాన్), దాసరి తిరుమలరావు, తోట రాము, కళింగపట్నం అప్పన్న, గేదెల రమణ, టిడిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు మట్ట పురోషోత్తం పాల్గొన్నారు.



ఆమదాలవలస : ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే రవికుమార్



నరసన్నపేట : ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే రమణమూర్తి



సంఘీభావం ప్రకటించిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు

21న డిఇఒ కార్యాలయం ముట్టడి

ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక పిలుపు

ప్రజాశక్తి- శ్రీకాకుళం

ప్రభుత్వ విడుదల చేసిన అసంబద్ధ రీఅపోర్షన్ ఉత్తర్వులు 19, 20, 21లకు వ్యతిరేకంగా రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 21న డిఒ కార్యాలయం ముట్టడిస్తామని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ప్రకటించింది. నగరంలోని ఎన్‌జిఒ హోమ్‌లో ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బమ్మిడి శ్రీరామ్మూర్తి, ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మజ్జి మదన్ మోహన్‌లు పర్యవేక్షించారు. సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్‌కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ 117 వల్ల మూడు లక్షల మంది విద్యార్థులు ప్రయివేటు పాఠశాలలకు వెళ్లిపోయారని అన్నారు. కూటమి ప్రభుత్వం కూడా అవే విధానాలను కొనసాగిస్తోందని విమర్శించారు. ఎపిటిఎఫ్ అధ్యక్షులు మజ్జి మదన్మోహన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీల, ఉద్యోగోన్నతుల కౌన్సెలింగ్ కచ్చితంగా మాన్యువల్‌గా నిర్వహించాలన్నారు. పాఠశాలల్లో తెలుగు మాధ్యమం సమాంతరంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆరు రకాల బడుల విధానం అమలు చేస్తే, ఈ ప్రభుత్వం తొమ్మిది రకాల బడుల విధానం ప్రవేశపెట్టడం ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేయడమేనన్నారు. ఇతర సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రంలో తెలుగు మీడియం లేకుండా చేయడం దారుణమన్నారు. ఉన్నత పాఠశాలల్లో 45 మంది విద్యార్థులు దాటితే రెండో సెక్షన్ ఏర్పాటు చేయాలన్నారు. మోడల్ ప్రైమరీ పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులుగా స్కూల్ అసిస్టెంట్లను నియమించకూడదన్నారు. ఎస్‌జిటిలకు ఉద్యోగోన్నతి కల్పించి వారినే హెచ్‌ఎంలుగా నియమించాలన్నారు. ఇంగ్లీష్, తెలుగు మీడియంలను, మైనర్ మీడియంలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఫౌండేషన్, బేసిక్ ప్రైమరీ పాఠశాలల్లో 40 మంది విద్యార్థులు దాటితే మూడో టీచర్ పోస్టు ఇచ్చి ఒక్క పోస్టు కూడా బ్లాక్ చేయకుండా బదిలీలు చేపట్టాలన్నారు. ఫౌండేషన్ ప్రాథమిక పాఠశాలల్లో టీచర్లు, విద్యార్థుల నిష్పత్తి 1:20 అమలు చేయాలన్నారు. రెండుసార్లు రేషనలైజేషన్‌కు గురైన టీచర్లకు బదిలీల్లో అన్ని స్టేషన్ల పాయింట్లు ఇవ్వాలన్నారు. రేషనలైజేషన్‌లో సీనియర్ బదిలీకి విల్లింగ్ ఇస్తే పాత స్టేషన్ పాయింట్లు అనుమతించాలన్నారు. రేషనలైజేషన్ ప్రక్రియ ఏటా చేపట్టకూడదన్నారు. నూతన సంస్కరణలకు నిరసనగా ఈ నెల 21న ఉమ్మడి జిల్లాల డిఇఒ కార్యాలయాల ముట్టడి, 23న పాఠశాల విద్య డైరెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఎస్‌టియు ప్రధాన కార్యదర్శి జి.రమణ, డిటిఎఫ్ అధ్యక్షులు పి.కృష్ణారావు, ఎపిటిఎఫ్ 1938 అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రవి, బి.వెంకటేశ్వర్లు, ఇతర సంఘాల నాయకులు సత్యనారాయణ, డి.శివరాంప్రసాద్, జి.భాస్కరరావు, ఎం.లక్ష్మణరావు, జె.మురళి, పిసిని వసంతరావు, పి.ప్రతాప్‌కుమార్, వి.శరత్‌బాబు పాల్గొన్నారు.

అలసత్వం వహిస్తే చర్యలు

గ్రానైట్ క్వారీలో ప్రమాద ఘటనపై ఆర్‌డిఒ అసహనం



మాట్లాడుతున్న ఆర్‌డిఒ కృష్ణమూర్తి

ప్రజాశక్తి- టెక్కలి

టెక్కలి రెవెన్యూ డివిజన్ పరిధిలోని పలు మండలాల్లో నిర్వహిస్తున్న గ్రానైట్ క్వారీ నిర్వహణలపై ఆర్‌డిఒ ఎం.కృష్ణమూర్తి అసహనం వ్యక్తం చేశారు. మెళియాపుట్టి మండలం దీనబందుపురం వద్ద ఉన్న గ్రానైట్ క్వారీలో ఇటీవల సంభవించిన ప్రమాదం ఘటనపై సంబంధిత యాజమాన్యం తప్పుదారి పట్టించిన వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎఎస్‌పి పి.శ్రీనివాసరావుతో కలిసి మైన్స్, పోలీస్, రెవెన్యూ, క్వారీ యజమానులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రమాదం సంభవించిన క్వారీలో పిడుగుపాటు కారణంగా ముగ్గురు మృతి చెందినట్లు యాజమాన్యం ప్రకటించిందని, కానీ, బాంబ్ బ్లాస్టింగ్ వల్ల ప్రమాదం చోటుచేసుకుందని తమ తనిఖీలో వెల్లడి అయిందని అన్నారు. రెవెన్యూ, పోలీస్, మైన్స్, పంచాయతీ అధికారులతో క్వారీలో తనిఖీలు చేపడతామన్నారు. అంతవరకు ఏ ఒక్క క్వారీ కూడా పనిచేయడానికి వీలుండదని స్పష్టం చేశారు. తనిఖీలు చేపట్టి క్లియరెన్స్ ధ్రువీకరణ పత్రం ఇచ్చిన తర్వాతనే క్వారీలు పనిచేయాలన్నారు. డ

ివిజన్ పరిధిలో సుమారు 70 వరకు క్వారీల్లో నిబంధనలు పాటించడం లేదని తనిఖీలో వెల్లడైందన్నారు. క్వారీలో పనిభద్రత లేకపోవడం, కనీస వేతనాలు అమలు చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. క్వారీల్లో భవిష్యత్‌లో ఎటువంటి ప్రమాదం చోటుచేసుకుంటే ఉపేక్షించేదని హెచ్చరించారు. కార్యక్రమంలో టెక్కలి, కోటబొమ్మాళి, మెళియాపుట్టి, కొత్తూరు, హిరమండలం, సారవకోట తహశీల్దార్లు రవి, రాచర్ల అప్పలరాజు, పాపారావు, బాలకృష్ణ, హనుమంతరావు, విజయలక్ష్మి, ఎస్‌ఐలు పాల్గొన్నారు.



నేడు, రేపు పిడుగులు పడే అవకాశం

ప్రజాశక్తి- శ్రీకాకుళం

బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో సోమవారం నుంచి ఈ నెల 23 వరకు జిల్లాలో తీరం వెంబడి 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు, ఉరుములతో, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో వావావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వానల సమయంలో బహిరంగ ప్రదేశాల్లో సంచరించవద్దని సూచించారు. చెట్ల కింద, విద్యుత్ స్తంభాల సమీపాన ఉండవద్దన్నారు. పిడుగులు, ఉరుముల సమయంలో మొబైల్ ఫోన్లు, హెడ్‌ఫోన్లు వాడకూడదన్నారు. విపత్తుల సమయంలో జిల్లా విపత్తు నిర్వహణ కేంద్రం 24 గంటల పాటు పనిచేస్తుందని తెలిపారు. ప్రాణాలే ముఖ్యమని, ప్రజలు అప్రమత్తంగా ఉండి భద్రత పాటించాలని అన్నారు.

22న టిడిపి మినీ మహానాడు

జిల్లా అధ్యక్షులు వెంకటరమణ

ప్రజాశక్తి- శ్రీకాకుళం

కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ జాతీయ మహాసభలు ఈనెల 26 నుంచి 28 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో ముందస్తుగా మినీ మహానాడు సభను ఈనెల 22న జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నట్టు జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ తెలిపారు. నగరంలోని 80 అడుగుల రోడ్డులో ఉన్న టిడిపి కార్యాలయంలో మినీ మహానాడు సన్నాహక సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ రోజు సాయంత్రం 4 గంటల నుంచి వేడుకలు ప్రారంభమవుతాయని అన్నారు. ఈ ఏడాది వైభవంగా వేడుకలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు హాజరవుతారని వెల్లడించారు. వారితో పాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, వివిధ కార్పొరేషన్ల ప్రతినిధులు, జిల్లా, మండలస్థాయి నాయకులు, కార్యవర్గ సభ్యులు పాల్గొవాలని కోరారు. సమావేశంలో జిల్లా పార్టీ నాయకులు పీరుకట్ల విఠల్‌రావు, ఉపాధ్యక్షులు పి.ఎం.జె.బాబు, సింతు సుధాకరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకటరమణ

సాలూరుకు ప్రత్యేక బస్సులు

శ్రీకాకుళం: ఈ నెల 18 నుంచి 21 వరకు సాలూరులో నిర్వహించనున్న శ్యామలాంబ గ్రామ దేవత ఉత్సవాలు సందర్భంగా ప్రయాణికుల సౌకర్యార్థం పాలకొండ, పలాస, టెక్కలి, శ్రీకాకుళం-1, 2 డిపోల నుంచి 356 ప్రత్యేక బస్సులు నడుపనున్నట్టు జిల్లా రవాణాధికారి ఎ.విజయకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం నుండి రాజాం వరకూ 80 బస్సులు, రాజాం నుంచి సాలూరు వరకూ 180 బస్సులు, బొబ్బిలి నుంచి సాలూరు వరకూ 96 బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. సాలూరు శ్యామలాంబ అమ్మవారి పండగ సందర్భంగా జిల్లా నుంచి బయలు దేరే దూరప్రాంత సర్వీసులు మినహా, మిగిలిన అన్ని మార్గాల్లో తిరిగే బస్సులను క్రమబద్ధీకరించి మళ్లించడం వల్ల, ప్రయాణికులకు కొంత అసౌకర్యం కలుగుతుందని, అందువల్ల ప్రయాణికులు ఈ ప్రత్యేక బస్సుల సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినం



కొవ్వొత్తుల ర్యాలీ వైద్య సిబ్బంది

ప్రజాశక్తి- శ్రీకాకుళం

అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వద్ద ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యాన ఆదివారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డిఎంహెచ్ఒ డాక్టర్ కె.అనిత, ఎయిడ్స్ నివారణాధికారి డాక్టర్ శ్రీకాంత్ ప్రారంభించారు. హెచ్ఐవి/ఎయిడ్స్‌తో చనిపోయిన వారిని వారిని మేము గుర్తుంచుకుంటాం, మేము మాట్లాడటతాం, మేము నడిపిస్తామన్న నినాదంతో ఈ స్మారక దినాన్ని ఏటా నిర్వహిస్తున్నట్టు డిఎంహెచ్ఒ అనిత తెలిపారు. బాధిత కుటుంబాలకు భరోసా కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో పాజిటివ్ నెట్వర్క్ ప్రెసిడెంట్, ఎఆర్‌టి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.సిహెచ్.అప్పలనాయుడు, స్వచ్ఛంద సేవకులు మంత్రి వెంకటస్వామి, ప్రోగ్రామ్ మేనేజర్ గంటల అదిలింగం తదితరులు పాల్గొన్నారు.

నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం

నేర ప్రవృత్తికి స్వస్తిపలకి, సత్ప్రవర్తనతో నడుచుకోవాలని జిల్లాలోని రౌడీ షీటర్లలకు పోలీసు అధికారులు అన్నారు. ఎస్‌పి ఆదేశాల మేరకు పలు పోలీసు స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లకు ఆదివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. నేరాలపై, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, ఘర్షణలకు దూరంగా ఉండాలన్నారు. ఎటువంటి అసాంఘిక కార్యక్రామాల్లో పాల్గోవడం చేయరాదన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి, మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా చేయకుండా ఉండాలని తెలిపారు.



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు

ఆకతాయిలపై ప్రత్యేక నిఘా

- గంజాయి రవాణా, వినియోగం కట్టడికి చర్యలు
- పాత నేరస్తుల కదలికలపై నిశిత పరిశీలన
- ప్రజల అప్రమత్తతతో చోరీలకు అడ్డుకట్ట
- శ్రీకాకుళం డిఎస్‌పి సిహెచ్.వివేకానంద

ప్రజాశక్తి- శ్రీకాకుళం

నేర నియంత్రణలో ప్రజల సహకారం అత్యంత కీలకమని శ్రీకాకుళం డిఎస్‌పి సిహెచ్.వివేకానంద అన్నారు. అనుమానిత వ్యక్తులు సంచరించినప్పుడు వారి కదలికలపై పోలీసులకు కచ్చితమైన సమాచారం అందించడం ద్వారా నేరాలను అరికట్టడానికి తోడ్పడుతుంది. శ్రీకాకుళం సబ్‌డివిజన్ పరిదిలో నేరాలను అదుపు చేయడంలో నిరంతరాయంగా కృషి చేస్తున్నామని తెలిపారు. పోలీసులకు ప్రజల నుంచి పూర్తి సహకారం ఉంటే ఎన్నో విజయాలు సాధించగలమన్నారు. మత్తు పదార్థాలను విక్రయించేందుకు కొందరు ముఠాలుగా ఏర్పడి ఇతర ప్రాంతాలను తెచ్చి విక్రయిస్తున్నారని అన్నారు. మాదకద్రవ్యాల వాడకంపై ఎస్‌పి కె.వి.మహేశ్వర రెడ్డి నేతృత్వాన ఇతర ఉన్నతాధికారుల సూచనలతో, సలహాలతో కొంత కాలంగా కృషి చేస్తున్నామని తెలిపారు. నేర నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై ముఖాముఖిలో భాగంగా 'ప్రజాశక్తి'తో మాట్లాడారు.

? నేరనియంత్రణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

నేరం జరిగిన తర్వాత నేరస్థులను పట్టుకోవడం కంటే నేరం జరగకుండా అడ్డుకో గలిగితే మంచి ఫలితాలు వస్తాయి. అయితే ఇందులో ప్రధానంగా ప్రజల సహకారం అవసరమవుతుంది. నిత్యజీవనంలో ఎంతోమంది మనకు ఎదురవుతుంటారు. అటువంటి వారిలో నేర ప్రవృత్తి ఉన్న వ్యక్తులను గుర్తుపట్టడం తేలికైన పని. వారి ప్రవర్తన, నడవడికను బట్టి ఆ వ్యక్తి ఆలోచనలను గమనించవచ్చు. ఉదాహరణకు నివాస ప్రాంతాల్లో అనుమానాస్పదరీతిలో ఎవరైనా సంచరిస్తుంటే గమనించడం తప్పని సరి. అలాగే తాళం వేసిన ఇళ్ల పరిసరాల్లో అనుమానాస్పదరీతిలో ఎవరైనా సంచరిస్తుంటే సమీపాల్లో నివాస ముంటున్న పట్టనట్టు వ్యవహరించడం కాకుండా అటువంటి వారిపై వెంటనే అప్రమత్తం కావాలి. ఆ సమాచారాన్ని తక్షణమే పోలీసులకు అందజేయాలి. అప్పుడే నేరం జరగకుండా అడ్డుకోగలం. ఈం కమైన ఆలోచన ప్రజల్లో రావాలి.

? గంజాయి రవాణా, వినియోగంపై ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

జిల్లాలో గంజాయి సాగులెక్కడా లేనప్పటికి పక్కనే ఉన్న ఒడిశా రాష్ట్రం నుంచి గంజాయి అక్రమ రవాణా సాగుతుంది. అయితే గడచిన ఏడాది కాలంగా పెద్దఎత్తున గంజాయి రవాణా, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడంతో కట్టడి చేయగలుతున్నాం. గంజాయి విక్రయాలు చేపట్టే ముఠాలను గుర్తించాం. వారు విక్రయించే ప్రదేశాల్లో నిఘా పెట్టి పెద్దఎత్తున అరెస్టులు చేపట్టడం వల్ల గంజాయి వాడకం కొంతమేరకు తగ్గింది. అయితే యువత మాదకద్రవ్యాల జోలికి పోకుండా ఉండేందుకు పెద్దఎత్తున పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కల్పిస్తున్నాం. ఎక్కడైనా వినియోగిస్తున్నట్టు సమాచారం అందిన వెంటనే క్షేత్రస్థాయిలో దాడులు నిర్వహిస్తాం. శ్రీకాకుళం నగరంతో పాటు ఆమదాలవలస రేల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లో నిరంతర నిఘా కొనిసాగిస్తున్నాం. అనుమానస్పద స్థితిలో కనిపిస్తే తక్షణమే ఆ ప్రాంతాల్లో తనికీలు చేపడుతున్నాం. దీనికి తోడు మారుమూల ప్రాంతాల్లో సైతం డ్రోన్లతో నిఘా ఉంది. యువతలో మార్పు వస్తే శతశాతం అరికట్టడానికి దోహదపడుతుంది.





? చోరీల నియంత్రణపై ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

దొంగతనాలను అరికట్టడానికి రాత్రిపూట గస్తీ పెంచాం. అయితే ప్రజలు అనాలోచిత చర్యల వల్ల కొన్నిసార్లు దొంగతనాలు జరుగుతున్నాయి. ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లే వారు ముందుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని పలుమార్లు చెపుతున్నా... నిర్లక్ష్యంగా ఉంటున్నారు. తాళం వేసిన ఇళ్లలను లక్ష్యంగా చేరుకుని చోరీలు జరుగుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెంచాం. జైళ్లో ఉన్న నేరస్థులు, బయటకు వచ్చిన నేరస్థుల కదలికలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ద్వారా నేరాలను అదుపు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. స్టేషన్ల వారీగా పోలీసింగ్ మరింత పటిష్ట వంతంగా ఉండేందుకు ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ముందుకెళ్తున్నాం.

? రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న చర్యలు ఏమిటి?

సబ్‌డివిజన్ పరిదిలో జాతీయ రహదారితో పాటు గ్రామీణ, పట్టణ రహదారులు ఉన్నాయి. రోడ్డుపై ప్రయాణించే సమయంలో వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి. రహదారి భద్రతను దృష్టిలో ఉంచుకుని హెల్మెట్ దరించాలి. అయితే వాహనదారులు అనేక మంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇటువంటివారిపై చర్యలు తీసుకుంటున్నాం. హెల్మెట్ ప్రాధాన్యతను తెలియజెప్పేందుకు రహదారి భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నాం. దీనికితోడు ప్రధాన కూడళ్లలో నియంతరాయంగా వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నాం. 18 ఏళ్లు నిండని వయసు గల బాలలకు వాహనాలు ఇవ్వడం వల్ల తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇటువంటి వారి నిర్లక్ష్యం వల్ల కొన్నిసార్లు వారి ప్రాణాలకు ముప్పువాటిల్లుతోంది. మరి కొన్నిసార్లు ఎదుటివారి ప్రాణాలపైకి వస్తోంది. అందువల్ల తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇచ్చి రోడ్డుపైకి నడిపేందుకు అనుమతించడం సరికాదు. ఆటోడ్రైవర్లు వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి.



పరీక్షలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శంకర్

నిరుద్యోగ యువతపై కేంద్రమంత్రి శ్రద్ధ

ప్రజాశక్తి- శ్రీకాకుళం

తన తండ్రి ఎర్రన్నాయుడు జ్ఞాపకార్థం నిరుద్యోగ యువతను ప్రోత్సహించి వివిధ పోటీ పరీక్షల్లో రాణించేందుకు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తనవంతు సహకారాన్ని అందిస్తున్నారని, అందులో భాగంగా విద్యా సంకల్పం పేరిట పోటీపరీక్ష నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. ఆదివారం నగరంలోని కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో డిఎస్‌సి, కానిస్టేబుల్ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులకు కంప్యూటర్ ఆధారిత మాక్‌టెస్టు నిర్వహించారు. ఈ పరీక్షలను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న డిఎస్‌సి అభ్యర్థుల నిరీక్షణకు తెరదించి డిఎస్‌సి నోటిఫికేషన్ ఇచ్చారని, ఈపోటీ పరీక్షలో నెగ్గి ఉపాధ్యాయ వృత్తిలోకి రావడానికి మాక్‌టెస్టు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. పరీక్ష నిర్వహణకు సహకరించిన కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల డైరెక్టర్, బిజిఆర్ ఫౌండేషన్ ప్రతినిధి బరాటం శ్రీనివాస చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె.శివశంకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీ కార్యాలయ సిబ్బంది విజయ్, సాగర్, తేజ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న శ్యామ్ ప్రసాద్‌రెడ్డి

డయాలసిస్‌లో సౌకర్యాల పరిశీలన

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఇచ్చాపురం ప్రభుత్వాస్పత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు గత ప్రభుత్వంలోనే అనుమతులు పొందాయని సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. నాడు స్థానిక డయాలసిస్ కేంద్రంలో సౌకర్యాలను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనులు పూర్తి చేసి ఐదు డయాలసిస్ యంత్రాలతో సేవలు ప్రారంభించేందుకు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. డయాలసిస్‌కు 24/7 విద్యుత్ సరఫరా అవసరమని అన్నారు. మండలంలోని, మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కిడ్నీ రోగులకు ఈ డయాలసిస్ కేంద్రం ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రతినిధి పిలక విజయ్ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న తులసీవరప్రసాదరావు

చెక్‌డ్యామ్‌ల పరిశీలన

ప్రజాశక్తి- కొత్తూరు

రానున్న వర్షాకాలం దృష్ట్యా వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సూచనలు మేరకు ఎంపిపి లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు కొత్తూరులోని పలు మదుములను, చెక్‌డ్యామ్‌లను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలతో పాటు రైతుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఈయన వెంట ఇరిగేషన్ ఇంజినీర్ పైల ప్రసాదరావు, కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు గోగుల చిట్టిబాబు, కర్లెమ్మ నీటి సంఘం అధ్యక్షులు బోర శ్రీరాములు, ఉపాధ్యక్షులు పడాల వెంకటకృష్ణ, పెదకోట యతిరాజు, లోతుగెడ్డ శంకరరావు ఉన్నారు.

ఉద్యమంలో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం

ఉపాధ్యాయుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టే ఉద్యమాల్లో స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (ఎపిఎస్‌టిఎ) భాగస్వామ్యం అవుతుందని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినాన చందనరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మజ్జి చిన్నబాబు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సప్పటి మల్లేసు, పంచాది గోవింద రాజులు, వర్కింగ్ ప్రెసిడెంట్ మేడిశెట్టి సాయిరాజ్, సహాధ్యక్షులు నెమలిపురి విష్ణుమూర్తి, జాయింట్ సెక్రటరీ కె.కె.రామిరెడ్డి, కోశాధికారి ఎస్.దాలప్పన్న తదితరులు ఒక ప్రకటనలో తెలిపారు. తొమ్మిది రకాల స్కూల్ వ్యవస్థ గందరగోళంగా ఉందని .ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ నూతనంగా ఏర్పాటు చేస్తున్న పాఠశాలల పునర్వ్యవస్థీకరణ విధానాన్ని అనేక మంది తల్లిదండ్రులు వ్యతిరేకిస్తు న్నారని పాత పద్ధతిలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల వ్యవస్థలను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. అలానే బదిలీలు, రేషనలైజేషన్‌లో ఉన్న అసంబద్ధమైన విధానాలను వ్యతిరేకిస్తున్నా మన్నారు. ముఖ్యంగా స్కూల్ అసిస్టెంట్లును ఎలిమెంటరీ పాఠశాలకు కేటాయించడం, రెండు, మూడుసార్లు రేషనలైజేషన్ గురైన ఉపాధ్యాయులకు సరైన న్యాయం జరగకపోవటం హైస్కూల్‌లో సెక్షన్‌కు 54 మందిని పరిగణించడం ఉపాధ్యాయ వర్గాలకు ఆందోళనకు గురిచేస్తుందని, అన్నిరకాల పాఠశాలల్లో విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి ఒకేలా ఉండాలని డిమాండ్ చేశారు. ఐక్యవేదిక ఇచ్చిన పోరాటానికి సంపూర్ణ మద్దతును ప్రకటిస్తుందని తెలియజేశారు.

రోడ్డు తవ్వేశారు.. వదిలేశారు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

మరమ్మతు పనులు చేపడతామని రహదారి తవ్వేసి వదిలేశారని స్థానికులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పూండి మంచినీల్లపేట రహదారి మరమ్మతు పనులు ఐదు నెలల క్రితం ప్రారంభంచారు. ఈ క్రమంలో రహదారి పలుచోట్ల ప్రొక్లెయినర్‌తో తవ్వేసి వదిలేశారు. ఇంతవరకు పనులు చేపట్టకపోవడంతో వాహనచోదకులు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. పూండి వైఎస్ఆర్ కూడలిలో పెద్ద వాహనాలు, బస్సులు వెళ్లే సమయాల్లో దుమ్ము, ధూళి చెలరేగి దుకాణాల్లో వస్తుందని వ్యాపారులు బోయిన భార్గవ్, పిన్నింటి జయరాం తదితరులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అధికారులు, ప్రజాప్రతినిధుల స్పందించి రహదారి పనులు చేపట్టాలని కోరారు.



అసంపూర్తిగా నిలిచిన పనులు

అకాల వర్షాలు.. అపరాలకు తీవ్ర నష్టాలు

- దోచుకుంటున్న దళారులు
- లబోదిబోమంటున్న రైతులు



కోతకు సిద్ధంగా ఉన్న అపరాల పంట

ప్రజాశక్తి- బూర్జ

అన్నదాతకు కష్టాలు తప్పడం లేదు. అకాల వర్షాలు అన్నదాత నడ్డి విరుస్తున్నాయి. దిక్కుతోచని స్థితిలో రైతన్నలు కొట్టుమిట్టాడుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో నష్టాలు చవిచూసిన రైతన్నలకు రబీ సీజన్‌కు సంబంధించి అపరాల పంటలలోనైనా గట్టెక్కొచ్చని ఎంతో ఆశగా ఉన్న రైతులకు నిరాశ ఎదురైంది. గత ఆరు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో అపరాల పంటలకు తీవ్రం నష్టం వాటిల్లే పరిస్థితి తలెత్తింది. పెసర, మినుము, నువ్వులు వంటి పంటలకు పెద్దఎత్తున నష్టం వాటిల్లిందని రైతులు గగ్గోలు పెడుతున్నారు. పెసర, మినుము, నువ్వులు పంటలు చేతికి అందివచ్చే సమయంలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో పంటలు మునిగిపోయి కుళ్లిపోయిన పరిస్థితి తలెత్తుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దళారులదే హవా....

అపరాల పంటలపైన కూడా దళారుల హవా కొనసాగుతుంది. పెసర, మినుము, నువ్వులు రూ.90 నుంచి రూ.120 వరకు ధర ఉండగా కేవలం వర్షానికి తడిచాయనే నెపంతో రూ.60, రూ.50 చొప్పున కొనుగోలు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. దళారులు, అపరాల కొనుగోలు వ్యాపారులు ఇదే అదునుగా నచ్చితే అమ్మండి లేకపోతే మానేయండి అని చెప్పడంతో తమకు ఏం చేయాలో తెలియని పరిస్థితి తలెత్తిందని రైతులు గగ్గోలు పెడుతున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో చేతికి అందివచ్చిన పంట నీట మునిగిందని రైతులు వాపోతున్నారు.



తడిచిన మినప పంట

దళారులు దోచేస్తున్నారు



కేవలం పంటలు తడిచాయనే నెపంతో దళారులు తక్కువ ధరకు అడుగుతున్నారు. దళారులంతా ఒక్కటవ్వడంతో తక్కువ ధరకు విక్రయించాల్సిన పరిస్థితి తలెత్తింది.

- జడ్డు అప్పలనాయుడు, రైతు

పట్టించుకోని అధికారులు

అన్నదాతకు అండగా ఉంటామన్న ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదని రైతులు గగ్గోలు పెడుతున్నారు. అపరాల పంటలో కనీస లాభాలు చూస్తామని ఎంతో ఆశతో సాగు చేశామని చేతికి పంట అందివచ్చే సమయంలో వర్షం నిండా ముంచిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదుకోవాల్సిన ప్రభుత్వం మొహం చాటేస్తుందని, పట్టించుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారని ఆరోపిస్తున్నారు. అన్ని గ్రామాల్లోనూ పెసర, మినుము, నువ్వుల పంటలు అధిక శాతంలో నష్టం వాటిల్లిందని, ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి నష్టపోయిన తమకు ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల రైతులు కోరుతున్నారు.

తీవ్రంగా నష్టపోయాం



విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో తీవ్ర నష్టం వాటిల్లింది. పెట్టుబడి కూడా రాని పరిస్థితి తలెత్తింది. అధికారులు పరిశీలన జరిపి ప్రభుత్వం తరపున రైతులను ఆదుకోవాలి.

- సిహెచ్ శంకరరావు, రైతు



టార్పాలిన్‌తో కప్పిన మినప పంట

క్రమబద్ధీకరణకు అవకాశం

ఆమదాలవలస: పట్టణ గృహ విద్యుత్ వినియోగదారులు 50 శాతం రాయితీతో అదనపు విద్యుత్ లోడును క్రమబద్ధీకరించు కోవచ్చునని విద్యుత్ అసిస్టెంట్ ఇంజినీర్ జి.రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశం జూన్ 30 వరకు మాత్రమేనని తెలిపారు. సమీపంలో ఉన్న మీసేవా కేంద్రంలోగాని, ఇపిడిసిఎల్ వెబ్‌సైట్ నందుగాని దరఖాస్తు చేసుకుని తగిన చార్జీలు చెల్లించి అదనపు విద్యుత్ లోడును క్రమబద్ధీకరించు కోవచ్చునని తెలిపారు. అదనపు విద్యుత్ ధర ఒక కిలోవాట్‌కు రూ.2,250కాగా తగ్గింపు ధరలో రూ.1250, రెండు కిలోవాట్లకు రూ.2250, మూడు కిలో వాట్లకు రూ.3650, నాలుగు కిలో వాట్లకు రూ.4850, ఐదు కిలో వాట్లకు రూ.6050 చెల్లించి అదనపు విద్యుత్ లోడ్‌ను క్రమబద్ధీకరించు కోవచ్చునని ఆ ప్రకటనలో తెలిపారు.

ప్రతి విద్యార్థీ మొక్క నాటాలి

లావేరు: గ్రంథాలయ ఆవరణలో ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటాలని గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఆదివారం స్థానిక శాఖా గ్రంథాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పుట్టినరోజు సందర్భంగా గ్రంథాలయానికి వచ్చి ఒక మొక్క నాటాలన్నారు. మొక్కలు వాటి సంరక్షణ, వాటి ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. సహాయకుడు వీరభద్రుడు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పోటెత్తిన ప్రజలు

పాలవలసకు పోటెత్తిన జనం

సోంపేట: మండలంలోని పాలవలసలో గత తొమ్మిది రోజులు నిర్వహించిన రౌతు పోలమ్మతల్లి సంబరాలు ఆదివారంతో ముగిశాయి. ఆదివారం భోజనాలు ఏర్పాటు చేయడంతో బంధువులతో, పరిసర గ్రామాల ప్రజలతో పాలవలస కిక్కిరిసింది. ఊకపోస్తే రాలనంత జనం రావడంతో ఒకింత అవస్థలకు గురయ్యారు. గ్రామంలోని అన్ని విధుల్లో విద్యుత్ దీపాలంకరణలతో కళకళలాడాయి.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి- పొందూరు

మండలం తండ్యాం పంచాయతీ లక్ష్మీపురంలో మేదరమెట్ల సుందరరావు ఇంటివెనుక గల ఖాళీ ప్రదేశంలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఆదివారం సాయంత్రం ఎస్ఐ సత్య నారాయణ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. ముందుస్తు సమాచారం మేరకు పేకాట శిబిరంపై చేసిన దాడిలో ఎన్ని రవికుమార్, బొచ్చ శివరావు, గుంటుకు జగన్నాధరావు, కెల్ల సురేష్‌కుమార్, బాలబొమ్మ జానకిరావు, వెలిచేటి రామచంద్రరావులను పట్టుకున్నట్లు తెలిపారు. వీరివద్ద రూ.20,400, ఐదు సెల్‌పోన్లును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. దీనిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

క్రీడలపై యువత ఆసక్తి చూపాలి

ఎమ్మెల్యే రవికుమార్



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

ప్రజాశక్తి- ఆమదాలవలస

ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చే క్రీడలపై యువత ఆసక్తి పెంచాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని తొగరాంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాల్యం నుంచి చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకొని మంచి ప్రతిభ కనబరిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం పొందవచ్చునన్నారు. క్రీడలు ఆడటం వలన యువతకు ఆరోగ్యంతో పాటు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయన్నారు. ప్రభుత్వం క్రీడాకారులకు విద్య, ప్రభుత్వ ఉద్యోగాలలో మూడు శాతం రిజర్వేషన్ కల్పిస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి క్రికెట్ టోర్నమెంట్‌లు నిర్వహించి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు నిర్వాహకులు చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే క్రికెట్ ఆడి అందరిని ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షులు మెట్ట సుజాత, నారాయణపురం ప్రాజెక్ట్ చైర్మన్ సనపల ఢిల్లీశ్వరరావు, ఎంపిపి ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, దూసి సాగునీటి సంఘం అధ్యక్షులు హనుమంతు బాలకృష్ణ, టిడిపి నాయకుడు సంపదరావు మురళి, కూటమి నాయకులు, యువత, క్రీడాకారులు పాల్గొన్నారు.

అలనాటి జ్ఞాపకాలు.. ఆనంద సాగరాలు

పొందూరు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999 - 2000 విద్యా సంవత్సరంలో పదోతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. సుమారు 25 ఏళ్ల క్రితం ఒకేచోట చదువుకున్న వారంతా మరలా అదేచోట చేరి సందడి చేశారు. వేర్వేరు ప్రాంతాల్లో, వేర్వేరు వృత్తుల్లో స్థిరపడిన వారంతా పాఠశాల స్థాయిలో చేసిన అల్లర్లును, చిలిపి చేష్టలను, మధుర స్మృతులను గుర్తుకు తెచ్చుకుని ఆనందంగా గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను జ్ఞాపికలతో సత్కరించారు.



వేదికపై పూర్వ విద్యార్థులు



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కవిటి: వారంతా సుమారు 20 ఏళ్ల తరువాత కలుసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు.. ఆలింగనాలూ చేసుకున్నారు. ఆడారు.. పాడారు. తమకు విద్యా బుద్ధులు నేర్పించి తమ భవిష్యత్‌కు దిశానిర్దేశం చేసిన గురువులను సన్మానించు కున్నారు. అలనాటి తమ చిలిపి చేష్టలు, మధుర జ్ఞాపకాలను తలచుకుని ఆనంద సాగరంలో తేలియాడారు. 2005-06 పదో తరగతి విద్యార్థుల ఈ అపురూప కార్యక్రమానికి బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికైంది.

సేవల్లో నందమూరి అభిమానుల స్ఫూర్తి

శ్రీకాకుళం: నందమూరి అభిమానులు, సేవా తత్పురుషులని, ఎన్‌టిఆర్ అభిమానులు చేస్తున్న సేవలు అభినందనీయమని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. జూనియర్ ఎన్‌టిఆర్ 42వ జన్మదినం సందర్భంగా నగరంలో ఆదివారం సరస్వతి థియేటర్ వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నందమూరి కుటుంబ నటులకు ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి ఉందని, వారి పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఉచితవైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, అన్నదానాలు, చలివేంద్రాలు, క్రీడాపోటీలు, పేదవారికి సాయమందించడం వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా జూనియర్ ఎన్‌టిఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు దుంగ శ్రీధర్, కళ్యాణ్ రామ్ ఫ్యాన్స్ అధ్యక్షులు బుర్రి మధు, సరస్వతి థియేటర్ మేనేజర్ చిన్న రాజు, జిల్లా ఎన్‌టిఆర్ ఫ్యాన్స్ ఉపాధ్యకులు పి.గోవిందరావు, పి.శ్రీనివాసరావు, బొట్ట కామరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్టార్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విజయ్ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న బాడీ బిల్డింగ్ పోటీల పోస్టర్‌ను ఎమ్మెల్యే విడుదల చేశారు.



ఎమ్మెల్యే శంకర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అభిమానులు



ఈశ్వరరావు మృతదేహం

పాలవలసలో వ్యక్తి అనుమానాస్పద మృతి

హత్య అంటున్న కుటుంబీకులు

ప్రజాశక్తి- సోంపేట

మండలంలోని పాలవలస గ్రామ సమీపంలోని తోటల్లో గ్రామానికి చెందిన గోకర్ల ఈశ్వరరావు (35) శనివారం అర్ధరాత్రి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన స్థానికంగా సంచలనం కలిగించింది. మృతుడి కుటుంబ సభ్యులు, బారువ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలో పెయింటింగ్ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుండేవాడు. భార్య స్వాతి, ఇద్దరు పిల్లలు, తల్లి కాంతమ్మతో ఆనందంగా జీవనం సాగిస్తుండేవాడు. శనివారం రాత్రి వరకు స్నేహితులతో కలిసి గ్రామంలో నిర్వహిస్తున్న సంబరాలను చూసేందుకు ఈశ్వరరావు వెళ్లాడు. అర్ధరాత్రి దాటినా ఇంటికి రాలేదు. దీంతో భార్య స్వాతి, కుటుంబ సభ్యులు ఈశ్వరరావు కోసం వేతికినా ప్రయోజనం లేకుండాపోయింది. ఆదివారం ఉదయం గ్రామంలోని జాతీయ రహదారి వద్ద ఈశ్వరరావు ద్విచక్ర వాహనం పడి ఉండడం స్థానికులు గమనించారు. వెంటనే సమీప తోటల్లో వెతకగా రక్తపు మడుగులో ఈశ్వరరావు



మృతిదేహం కనిపించింది. వెంటనే స్థానికులు బారువ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ హరిబాబు నాయుడు, సోంపేట సిఐ మంగరాజు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈశ్వరరావు మృతదేహం పడి ఉన్న పరిస్థితులు చూసి హత్యగా భావిస్తున్నట్లు తెలిపారు. పలాస నుంచి క్లోస్టిన్ డాగ్ స్క్వాడ్ వచ్చి పరిశీలన చేశారు. మృతుడి భార్య స్వాతి ఇచ్చిన ఫిర్యాదు ఎస్ఐ తెలిపారు. ఈశ్వరరావును హత్య చేశారంటూ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో సంబరాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇటువంటి సంఘటన చోటు చేసుకోవడం స్థానికల్లో ఆందోళన రేకెత్తించింది.



మోహనరావు మృతదేహానికి వందనం సమర్పిస్తున్న జవాన్లు

జవాన్ అంత్యక్రియలు

ఆమదాలవలస: పురపాలక సంఘం పరిధిలోని ఆరోవార్డు టి.మన్నయ్యపేటలో గొద్దు మోహనరావు (46) బిఎస్ఎఫ్ జవాన్ అంత్యక్రియలు ఆదివారం సైనిక లాంఛనాలతో నిర్వహించారు. ఢిల్లీలోని బిఎస్ఎఫ్ హెడ్‌క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తుండగా శుక్రవారం మోహనరావు గుండెపోటుకు గురై మృతి చెందారు. శనివారం ఉదయం ఢిల్లీలోని ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం బిఎస్ఎఫ్ హెడ్‌క్వార్టర్స్ వద్ద బిఎస్ఎఫ్ అధికారులు మోహనరావు భౌతికకాయానికి నివాళ్లర్పించారు. ఆదివారం వేకువజామున ఐదు గంటలకు ఢిల్లీ నుంచి విమానంలో విశాఖ విమానాశ్రయానికి మోహనరావు భౌతికయం చేరుకుంది. అక్కడ సంబంధిత బిఎస్ఎఫ్ అధికారులు కూడా నివాళ్లర్పించారు. అనంతరం బిఎస్ఎఫ్ వాహనంలో భౌతికకాయాన్ని ఆయన స్వగ్రామమైన టి.మన్నయ్యపేట తరలించారు. శ్రీకాకుళం సమీపంలోని కొత్తరోడ్ నుంచి మన్నయ్య పేట వరకు యువకులు జాతీయ జెండాలను పట్టుకుని భారీ ర్యాలీ నిర్వహించారు. ఉదయం 11 గంటలకు ఇంటికి చేరుకున్న మోహనరావు పార్థివ దేహాన్ని చూసి భార్య, పిల్లలు, కుటుంబసభ్యులు విలపించారు. అనంతరం భారీ ర్యాలీగా గ్రామంలోని స్మశాన వాటికకు తరలించారు. అక్కడ మోహనరావు మృతదేహంపై త్రివర్ణ పతాకాన్ని ఉంచారు. మూడు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపి వందనం సమర్పిం చారు. ఈ అంత్యక్రియల్లో 6, 7 వార్డులకు చెందిన యువకులు, గ్రామస్తులు, నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

కొత్తూరు : మండలంలోని ఎన్నిరామన్నపేటకు చెందిన ఐదుగురు జూదరులు ఆదివారం అరెస్టు అయ్యారని ఎస్ఐ మహమ్మద్ అమీర్ అలీ తెలిపారు. కొద్ది రోజులుగా పేకాట ఆడుతున్న సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించా మన్నారు. ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.5,670 స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి

కొత్తూరు: రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములను కాపాడలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ డిమాండ్ ఒక ప్రకటనలో చేశారు. మండలంలోని మెట్టూరు పంచాయతీ నేరడి రెవెన్యూ సర్వే నంబరు 114లో 2.39 సెంట్ల విస్తీర్ణం ఉన్న డీ పట్టా ప్రభుత్వ భూమిలో భవనాలను నిర్మిస్తున్నారని అన్నారు. రెవెన్యూ అధికారులు పరిశీలించి సమగ్ర దర్యాప్తు చేపట్టి ఆక్రమణదారుల నిర్మాణాలను తక్షణమే నిలుపుదల చేయాలన్నారు. డీ పట్టాలు కలిగిన భూములను రైతులకు, వారి సంబంధిత వారసులకు అప్పగించాలన్నారు. లేకుంటే ప్రభుత్వం ప్రజా అవసరాలకు కేటాయించాలన్నారు.

ఘనంగా వార్షికోత్సవం

పలాస: మండలంలోని పెద్దనీలావతిలో ఉద్దాన ప్రాంత విద్యాభివృద్ధి వేదిక (యువివి) 23వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. యువివి అధ్యక్షులు బొమ్మాళి శివ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథి డాక్టర్ గొరకల గిరిబాబు పాల్గొని మాట్లాడారు. విద్య, సాహిత్య రంగంలో విశిష్ట సేవలందిస్తున్న కంచరాన రమేష్, సాతుపల్లి తాతారావు, తెప్పల కృష్ణమూర్తి, లండ సాంబమూర్తిలను సన్మానించారు. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, జాతీయస్థాయిలో నిర్వహించిన నీట్, ఐఐటి పరీక్షల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించారు. కార్యక్రమంలో కార్యదర్శి జి. లోకేశ్వరరావు, ఆర్థిక కార్యదర్శి జినగ సీతారామయ్య, గౌరవాధ్యక్షులు కుత్తుం ప్రకాష్‌రావు, ఉపాధ్యక్షులు పోతనపల్లి గీతమ్మ, పూర్వ అధ్యక్షులు దుమ్ము శంకరరావు, కుత్తుం వినోద్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కొత్తూరు : మండలంలోని మెట్టూరు బిట్-3లో ఉన్న గొట్ట రమణమ్మ అత్త లక్ష్మి, నేరడి సర్పంచ్ నక్క చిన్నముడ అత్త అక్కమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుల కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈమెతో పాటు వైసిపి మండల పార్టీ అధ్యక్షులు గండివలస ఆనందరావు, చింతాడ సూర్యనారాయణ ఎంపిటిసి వణుమ లక్ష్మీనారాయణ నిమ్మగడ్డ కృష్ణమూర్తి, తమ్మినాయుడు, పిన్నింటి శేషగిరిరావు, పి.గోవిందరావు ఉన్నారు.



పట్టువస్త్రాలను సమర్పిస్తున్న ఎస్‌పి

వైభవంగా మరిడమ్మ ఉత్సవం

పట్టువస్త్రాలు సమర్పించిన ఎస్‌పి

ఎచ్చెర్ల: మండలంలోని ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు విభాగం మైదానం ఆవరణం ఉన్న మరిడమ్మ తల్లి ఉత్సవాలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. రిజర్వ్ పోలీసు విభాగం ఆధ్వర్యాన ఏటా వైశాఖమాసంలో పోలీసు అధికారులు, సిబ్బంది అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ. ఈ ఉత్సవాల్లో ఎస్‌పి కె.వి.మహేశ్వర రెడ్డి పాల్గొని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిబ్బంది అందరూ సమైక్య భావంతో ఇటువంటి ఉత్సవాలు, పండగలు నిర్వహించడం శుభసూచకమని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ కె.నర్సింగరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



దర్శించుకుంటున్న శ్రీకాంత్

ఘనంగా గుణసరమ్మ ఉత్సవాలు

మెళియాపుట్టి : మండలంలోని పెద్దలక్ష్మీపురంలో నూతనంగా నిర్మించిన గుణశ్రమ ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముగ్గులు, కుంకుమ పూజాలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. తూర్పు కార్పొరేషన్ మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్‌బాబు దర్శించుకున్నారు.



గ్రంథాలు అందజేస్తున్న రామరాజు

గ్రంథాలయానికి గ్రంథాలు అందజేత

పాతపట్నం: మండలంలోని రౌతులక్ష్మీపురంలో ఉన్న సరస్వతి పుస్తక నిక్షిప్త కేంద్రానికి పాతపటానికి చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు విలువైన గ్రంథాలు, నీతి కథల పుస్తకాలు, జాతీయ నాయకుల జీవిత చరిత్ర పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్‌ను ఆదివారం అందజేశారు. గ్రంథాలయాలు జీవిత దిశ నిర్దేశానికి మార్గదర్శకాలని అన్నారు. గ్రామపెద్దలు యారబాటి సన్యాసిరావు, మన్మథరావు, కోటేశ్వరరావు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'పది' సప్లిమెంటరీ పరీక్షలు

టెక్కలి: పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం తొమ్మిదిన్నర నుంచి మధ్యాహ్నం పన్నెండున్నర వరకు పరీక్షలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి టెక్కలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికోన్నత పాఠశాలల్లో కేంద్రాలు కేటాయించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చీఫ్‌గా దాసరి నాగభూషణం, డిఒగా బొడ్డేపల్లి శేషగిరి, బాలికోన్నత పాఠశాల్లో చీఫ్‌గా ఉత్తరకవాటం గణపతి, డిఒగా కె.గోపాలకృష్ణ, వ్యవహరించనున్నారు. ఈనెల 25న ముగియనున్నాయి.

ఓపెన్ పరీక్షలు : సారస్వత పరీక్షల్లో భాగంగా ఓపెన్ పది, ఇంటర్ పరీక్షలు కూడా నేటి నుంచే ప్రారంభం కానున్నాయి. స్థానిక బాలికోన్నత పాఠశాల, ఇన్‌పేంట్ పాఠశాల్లో ఓపెన్ పది పరీక్షలు జరగనుండగా, ఆర్‌సిఎం ఇన్‌పేంట్ పాఠశాల్లో ఓపెన్ ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి చీఫ్ అధికారులుగా ఆర్.రమేష్, కురమాన దాలయ్య, ఎ.ఎ.కృష్ణమూర్తిలు వ్యవహరిస్తుండగా, డిఒలుగా అన్నాజీ, దొంకాన పాపారావు, కొండేటి అచ్యుతరావులు వ్యవహరించనున్నారు. ఈ పరీక్షలు ఉదయం తొమ్మిదిన్నర నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరగనున్నాయి. ఈ పరీక్షలు ఈ నెల 25తో ముగియనున్నాయి.